క్లుప్తంగా

ముక్కంటి సేవలో ఐఏఎస్ అధికారి



ఆలయంలో జవహర్ నాయక్

శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని గురువారం కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్ నాయక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయ పండితులు ఆశీర్వదించి, స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

మృతుడి కుటుంబానికి చేయూత

ఏర్పేడు: మండలంలోని ఎండీ పుత్తూరు ఎస్సీ కాలనీకి చెందిన తాతి సుబ్బరామయ్య కుటుంబానికి గురువారం వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి రూ.10 వేలు సాయం అందించి చేయూత నిచ్చారు. సుబ్బరామయ్య(51) గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సూచనల మేరకు కిషోర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం చేశారు.

మార్షల్ ఆర్ట్స్‌తో శారీరక దృఢత్వం



విద్యార్థులతో ఎస్‌ఐ రాఘవేంద్ర

శ్రీకాళహస్తి: మార్షల్ ఆర్ట్స్‌తో శారీరక దృఢత్వం పెరుగుతుందని తొట్టంబేడు ఎస్‌ఐ రాఘవేంద్ర తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో కెనీషితో ర్యూ కరాటే డో ఇండియా ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ ఫీడింగ్ ఈయామినేషన్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎస్‌ఐ పాల్గొన్నారు. విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ధనుష్ మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కరాటేలో బెల్ట్ ఫీడింగ్ కార్యక్రమం చాలా ముఖ్యమైందన్నారు. మార్సల్ ఆర్ట్స్‌తో విద్యార్థుల్లో చురుకుదనం పెరుగుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మంగిరెడ్డి, వాసు, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని సబ్జెక్ట్‌లపై పట్టు సాధించాలి



సామర్థ్యాలను తెలుసుకుంటున్న ఎంఈఓ

బుచ్చినాయుడుకండ్రిగ: విద్యార్థులు అన్ని సబ్జెక్ట్‌లలో పట్టు సాధించేలా బోధన సాగాలని మండల విద్యాశాఖాధికారి–2 మునిసుబ్రమణ్యం తెలిపారు. గురువారం ఆయన మండలంలోని కంచనపుత్తూరు ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధన చేసి, వారిలోని ప్రతిభను వెలికి తీయాలన్నారు.

నైట్ విజన్‌పై అవగాహన



తల్లిదండ్రులతో మాట్లాడుతున్న సుబ్రమణ్యం

ఏర్పేడు: మండలంలోని మన్నసముద్రంలో గురువారం ఇంగ్లిషు ఉపాధ్యాయుడు సుబ్రమణ్యం విద్యార్థుల ఇళ్లకు వెళ్లి నైట్ విజన్‌పై అవగాహన కల్పించారు. బండారుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన్నసముద్రం గ్రామానికి చెందిన పలువురు పదవ తరగతి చదువుతున్నారు. పరీక్షలు దగ్గర పడుతుండడంతో ఇళ్లకు వెళ్లి రాత్రిళ్లు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. సెల్ ఫోన్‌లు, టీవీలకు దూరంగా ఉంటూ చదువుపై ఏకాగ్రత ఉంచాలని చెప్పారు. తెల్లవారు జామునే నిద్రలేపి చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు.

రగ్బీ జాతీయ పోటీలకు ఎంపిక



సుప్రిత

వరదయ్యపాళెం: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న సుప్రిత రగ్బీ జాతీయ పోటీలకు ఎంపికై oది. ఇటీవల కర్నూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు పీడీ బందిల కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం పెద్ద పాండూరులో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో విద్యార్థిని సుప్రితను ఎమ్మెల్యే ఆదిమూలం అభినందించారు.

జగన్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి

నారాయణవనం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని, సంక్షేమం, అభివృద్ధి కొనసాగింపునకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం ఉదయం పాలమంగళం దక్షణం కండ్రిగలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. సాయంత్రం పాలమంగళం ఉత్తరపుకండ్రిగ సచివాలయంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించి, సంక్షేమ ఫలాల డిజిటల్ బోర్డును ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదిమూలం మాట్లాడుతూ కరోనా కష్టంలోనూ నవరత్నాలతో పాటు పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారు. కుటుంబం ఆర్థికంగా ఎదగడంలో మహిళల పాత్రను గుర్తించిన జగనన్న పథకాలను వారి పేరిట అమలు చేసి, వారి ఖాతాలకు నగదును జమ చేశారన్నారు. ఎంపీడీవో కృష్ణమూర్తి, సర్పంచ్‌లు ప్రేమలత, సాయిరవి, మాజీ ఎంపీపీ సుబ్బరాయశెట్టి, పార్టీ నాయకులు రాజారెడ్డి, మార్కండేయరెడ్డి, కన్నయ్య, కుండయ్య, చంద్ర, రోసయ్య, సుబ్బరాయలు, బాలాజీ, దొరైరాజ్, పరందామయ్య పాల్గొన్నారు.

వీధి వేషగాళ్ల మాయమాటలు నమ్మొద్దు

వరదయ్యపాళెం: ఎన్నికలు వచ్చే సరికి మాయమాటలు చెప్పే వీధి వేషగాళ్ల మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని పెద్ద పాండూరులో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం, గెలిచాక ప్రజలను మోసం చేయడమే టీడీపీ నైజమన్నారు. ఆ దశగా నియోజకవర్గంలో అప్పుడప్పుడు చుట్టపుచూపుతో ప్రతిపక్ష పార్టీ నేతలు అక్కడక్కడా ఓ గ్రామానికి వెళ్లి డ్రామా ఆర్టిస్టులా వ్యవహరిస్తున్నారని, వారి వినయాలను ప్రజలు తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పెద్ద పాండూరు సచివాలయ పరిధిలో రూ.31.28 కోట్లు అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు పెట్టారని, అభివృద్ధి అంటే ఇదే అని టీడీపీ శ్రేణులు తెలుసుకోవాలని హితవు పలికారు. అనంతరం పాండూరు పాత దళితవాడ సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు నాయుడు దయాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్టు బోర్డు మెంబర్ పెద్దిరెడ్డి మల్లికార్జునరెడ్డి, వైస్ ఎంపీపీ శ్యామల, సర్పంచ్ కవిత, ఎంపీటీసీ అంకమ్మ, సోషల్ మీడియా కో–కన్వీనర్ శోభన్ యాదవ్ పాల్గొన్నారు.



వరదయ్యపాళెం: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

బీఎన్‌కండ్రిగ మండలంలో..

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పల్లమాలలో సర్పంచ్ జొన్నల రమణమ్మ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అరణివిద్యానాథరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, మణినాయుడు, వైస్ ఎంపీపీ బాబురెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి మునికృష్ణ పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని వైఎస్సార్‌సీపీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి పంచాయతీలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా రాష్ట్రంలో అర్హులైన అన్ని వర్గాలకు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.



సత్యవేడు: పథకాల బోర్డు ఆవిష్కరణ

ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. చెర్లోపల్లి సచివాలయ కన్వీనర్ మావిళ్లపల్లి వెంకటేష్, సర్పంచ్ స్వప్న, నాయకులు అంకయ్య, సుధాకర్‌రెడ్డి, పుష్ప, గీతాంజలి, సురేంద్ర యాదవ్, మధు, మోహన్, వెంకటరామయ్య, రాజ్యలక్ష్మి, వయ్యాల మనోహర్‌రెడ్డి, పసల కృష్ణయ్య, చెంగల్‌రాయుడు, మునిరాజు, నాగరాజు, ప్రసాద్, గురునాథం, రాజేష్ పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లి సచివాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే సాధ్యమని తెలిపారు. పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ సుధ, ఎంపీపీ సింధూశ్యామ్, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ బి.కాంతమ్మ, విజయ్, ఎంపీటీసీ చిత్ర, నాయకులు, కులశేఖర్ రెడ్డి, దేశన్, అలగేశన్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

ఏర్పేడు: మండలంలోని మేర్లపాకలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలు తెలిపే బోర్డును ప్రారంభించారు. పలువురు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనసాగిస్తున్నారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై చేకూరిన లబ్ధిని వివరించి, కరపత్రాలు అందజేశారు. అనంతరం రాత్రి పల్లె నిద్ర చేశారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమలయ్య, సర్పంచ్‌లు గంగాధరం, పెంచలయ్య, ఎంపీటీసీ సభ్యుడు భరత్‌కుమార్, వైస్ ఎంపీపీలు శ్రీనివాసులు, జనార్దన్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య పాల్గొన్నారు.



వరదయ్యపాళెం: జెండా ఆవిష్కరణ

అర్హతే ప్రామాణికంగా పథకాల లబ్ధి

సత్యవేడు: అర్హతే ప్రామాణికంగా పథకాలను అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని పీవీపురం సర్పంచ్ పోలమ్మ అన్నారు. గురువారం సచివాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. పథకాల వివరాల డిజిటల్ బోర్డును ఎంపీటీసీ నాగమ్మ కలసి సర్పంచ్ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పలు సంక్షేమ పథకాలు ద్వారా రూ. 18.70 కోట్లు లబ్ధి అందినట్లు తెలిపారు. ఈఓపీఆర్డీ ముని రవికుమార్, సచివాలయ కార్యదర్శి లీలా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



బీఎన్‌కండ్రిగ: కిట్స్ అందజేస్తున్న నాయకులు



పథకాల బోర్డు ఆవిష్కరణ



తొట్టంబేడు : జెండా ఆవిష్కరణలో నాయకులు



ఏర్పేడు: కరపత్రాలు అందజేస్తున్న కిషోర్‌రెడ్డి, నాయకులు

సచివాలయ భవనం, ట్యాంకు ప్రారంభం

పిచ్చాటూరు: మండలంలోని కారూరులో రూ.45 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, ఎస్ఎస్‌బీ పేటలో రూ.17.63 లక్షలతో నిర్మించిన రక్షిత మంచినీటి ట్యాంకు, నీటి సరఫరాను గురువారం ఎమ్మెల్యే ఆదిమూలం ప్రారంభించారు. అనంతరం ఆర్‌బీకేలో ఎరువులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మధుసూదన్ రావు, పీఆర్ డీఈ మధుసూదన్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ దామోదర్ నాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కేవీ చలపతి రాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సర్పంచ్‌లు నారాయణమ్మ, మనోహర్, అన్నాదురై, కిరణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, బేబి పాల్గొన్నారు.



కారూరులో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

తెప్పపై ఆండాళ్ జల విహారం



తెప్పపై విహరిస్తున్న ఆండాళ్ అమ్మవారు

నారాయణవనం: శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ కార్తీక తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం రాత్రి పద్మసరస్సులో తెప్పపై ఆండాళ్(గోదాదేవి) అమ్మవారు జల విహారం చేస్తూ భక్తులను కటాక్షించారు. ఉదయం ఆలయంలో ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోదాదేవికి స్నపన తిరుమంజనం నిర్వహించి, ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవర్లను పరిమళభరిత పుష్పమాలికలు, పట్టు పీతాంబరాలు, విశేష ఆభరణాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువుదీర్చారు. మేళ తాళాలు, కోలాట ప్రదర్శనల నడుమ అమ్మవారిని ఊరేగింపుగా పద్మసరస్సు వద్దకు వేంచేపు చేశారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన తెప్పపై అధిష్ఠింపజేశారు. తదుపరి వేద, నాద కచేరీల నడుమ మూడు ప్రదక్షిణలు అమ్మవారు తెప్పపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఆలయానికి చేరుకున్న అమ్మవారికి ఆస్థానం, ఏకాంత సేవను నిర్వహించారు. ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో పార్థసారథి, ఆలయ అధికారి నాగరాజు, భద్రతా జమేదార్ రాజశేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. మూడో రోజు శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేతంగా కల్యాణ వెంకటేశ్వరస్వామి తెప్పపై విహరిస్తారని ఆలయ అర్చకులు శ్రీధరభట్టాచార్య తెలిపారు.

ఘనంగా సత్యసాయిబాబా జయంతి

నాయుడుపేట టౌన్: భగవాన్ సత్యసాయిబాబా జయంతిని గురువారం పిల్లారిగుడి సమీపంలో ఉన్న సత్యసాయి మందిరంలో ఘనంగా నిర్వహించారు. సత్యసాయి సేవ సమితి సభ్యులు, మహిళలు భక్తి గీతాలు ఆలపిస్తూ పట్టణంలో స్వామి వారి చిత్ర పటాన్ని ఊరేగించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం సత్య సాయిబాబా మందిరం వద్ద నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. రాత్రి ఊంజల్ సేవ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి.



సత్యసాయిబాబా చిత్రపటంతో నగరోత్సవం

వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

చిల్లకూరు: భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో వెంకటసూర్యసాయి తెలిపారు. ఆయన గురువారం తిప్పగుంటపాళెం సమీపంలోని కండలేరు క్రీక్ వద్ద ఉన్న ఉప్పుటేరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిస్తే ఉప్పుటేరుకు వరద నీరు ఎక్కువగా వస్తుందని తెలిపారు. తద్వారా రాకపోకలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఈవోపీఆర్‌డీ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.



తిప్పగుంటపాళెం వద్ద లోలెవల్ చప్టాను పరిశీలిస్తున్న ఎంపీడీవో తదితరులు

దుర్గిపేరికి వడ్డెర్ల పాదయాత్ర

ఏర్పేడు: ఎస్టీ జాబితాలో చేర్చాలని తిరుపతి నుంచి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి బయలుదేరిన వడ్డెర్ల మహా పాదయాత్ర గురువారం సాయంత్రానికి మండలంలోని దుర్గిపేరి గ్రామానికి చేరుకుంది. పలువురు వడ్డెరలు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. రాత్రి దుర్గిపేరిలో బసచేసి శుక్రవారం ఉదయం పాదయాత్రను ప్రారంభించనున్నారు. బీసీ, వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్, సహదేవయ్య, విద్యాసాగర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహానంది విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ



భూమి పూజలో పాల్గొన్న గ్రామస్తులు

వరదయ్యపాళెం: వరదయ్యపాళెంలోని శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత త్రయంబకేశ్వరాలయంలో ఆలయ రాజగోపురం ఎదురుగా మహానందీశ్వరుని విగ్రహ ప్రతిష్ట కోసం గురువారం శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ విశ్రాంత చీఫ్ మేనేజర్ బొప్పన మోహనమురళీ, శాంతి దంపతుల చేతుల మీదుగా ఆలయ అర్చకులు రాజేంద్రప్రసాద్ ప్రత్యేక పూజను నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నిర్మల్ కుమార్, హరికృష్ణ, చంద్రబాబు, వైస్ ఎంపీపీ పద్మావతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీమా తక్షణ సాయం అందజేత

ఏర్పేడు: మండలంలోని ఎండీపుత్తూరులో గురువారం సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేశారు. రెండు రోజుల కిందట గ్రామానికి చెందిన బత్తెయ్య(54) అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు అందజేశారు.

ఆటో బోల్తా ఒకరికి తీవ్ర గాయాలు

చిల్లకూరు: మండలంలోని బూదనం సమీపంలో గురువారం ఆటో బోల్తా పడి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. ఓజిలికి చెందిన ఆటో ముగ్గురు ప్రయాణికులతో గూడూరు నుంచి బయలుదేరింది. బూదనం టోల్ ప్లాజా సమీపంలో ఆటో అదుపు తప్పి గుంతలోకి బోల్తా పడింది. దీంతో గురవమ్మ తీవ్రంగా గాయపడింది. ఆమెను హై వే అంబులెన్స్ ద్వారా గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కండలేరులో 11.142 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 11.142 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వరద కాలువ నుంచి జలాశయానికి 300 క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లో లెవల్ స్లూయిజ్‌కు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సమగ్రంగా కుల గణన సర్వే





సత్యవేడు: మాట్లాడుతున్న డీఎల్‌డీఓ వెంకటశేషయ్య, నారాయణవనం: శిక్షణ ఇస్తున్న ఏఓ గుణశేఖర్

సత్యవేడు: కుల గణన సమర్థవంతంగా నిర్వహించాలని డీఎల్‌డీఓ వెంకట శేషయ్య తెలిపారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో కుల గణనపై మండల అధికారులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. డీఎల్‌డీఓ మాట్లాడుతూ కుల గణనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఎంతో ప్రతిష్టాత్మకం గా చేపట్టిన కులగణన పక్కాగా, సమగ్రంగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలతో ఈకేవైసీ తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. 8 సంవత్సరాలు లోపు పిల్లలు వివరాలు అవసరం లేదని తెలిపారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దారు. రవికుమార్, ఎంఈఓ కె.రవి, ఎంఈఓ టు ఉషా, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి సర్వే ప్రారంభం

నారాయణవనం: మండలంలో కుల గణన ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనిచేయాలని ఎంపీడీవో కృష్ణమూర్తి, ఏవో గుణశేఖర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో మండలంలోని పంచాయతీ, సచివాలయ కార్యదర్శులకు, ఉద్యోగులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సోమవారం నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు సర్వే నిర్వహించాల్సి ఉంటుందన్నారు. విధి, విధానాలపై ఏఎస్‌వో శ్రీధర్ శిక్షణ ఇచ్చారు. మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బీఎన్‌కండ్రిగ: మాట్లాడుతున్న తహసీల్దార్ భార్గవి

10రోజుల్లో పూర్తి చేయాలి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో కులగణన సర్వేను పక్కాగా చేయాలని తహసీల్దారు భార్గవి తెలిపారు. ఆమె గురువారం కులగణనపై సచివాలయాల సిబ్బంది, వీఆర్‌ఓలు, గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదిరోజుల లోపు సర్వేను పూర్తి చేయాలని తెలిపారు. ఏఓ త్రివిక్రమ్‌రావు, ఆర్‌ఐ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఉనికి కోసమే బీజేపీ నేతల విమర్శలు

తిరుపతి కల్చరల్: భారతీయ జనతా పార్టీ నేతలు కేవలం తమ రాజకీయ ఉనికి చాటుకునేందుకు అడ్డగోలుగా పస లేని విమర్శలు చేస్తూ కుట్రలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఏఆర్.అజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన స్వార్థ రాజకీయం కోసం అనేక పార్టీల మారిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పురంధేశ్వరి ఇటీవల రాష్ట్రంలో మద్యం, ఇసుక గురించి పచ్చి అబద్ధాలు వల్లించే ప్రయత్నం చేశారన్నారు. గత నాలుగేళ్లలో ఏపీలో మద్యం సేవించి 5 లక్షల మంది చనిపోయారని అసత్య ప్రచారాలు చేశారని, అది నిజమని ఆమె నిరూపించాలని, లేని పక్షంలో ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిన్న మరో బీజేపీ నేత ఏ మాత్రం రాజకీయ అవగాహన లేకుండా రాష్ట్రంలో నిత్యావసర ధరలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విపరీతంగా పెంచిందని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. నిత్యావసర ధరలు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటాయన్న కనీస పరిజ్ఞానం కూడా లేకుండా విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. రాష్ట్ర విభజన వల్ల ఏపీ నష్టపోయిందని, ఈ మేరకు కేంద్రం విభజన హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదన్న విషయం వీరికి గుర్తు లేదా ? అని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమానికి నిరంతరం రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుంటే చూసి ఓర్వలేక విమర్శలకు దిగడం దారుణమన్నారు. 1987 దేవదాయ శాఖ చట్టం ప్రకారం ఆలయాల అభివృద్ధికి, యాత్రికుల సంక్షేమానికి టీటీడీ నిధులు ఖర్చు చేయాలనే నిబంధన ఉందన్న విషయం మరిచి తిరుపతికి వచ్చే శ్రీవారి భక్తుల ఆరోగ్యం కోసం, పారిశుద్ధ్యం కోసం టీటీడీ నిధుల కేటాయింపు నిర్ణయాన్ని సైతం అడ్డుకోవడం శోచనీయమన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు పసుపులేటి సురేష్, జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, కార్తీక జనార్దన్, వంశీ, మోహన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అజయ్‌కుమార్

బ్యారేజ్‌కు చేరిన వరద నీరు

వాకాడు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా నాలుగు రోజులుగా మండలంలో ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. దీంతో వాకాడులోని వైఎస్సార్ స్వర్ణముఖి బ్యారేజ్‌కు భారీగా వరద నీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తోంది. బ్యారేజ్ నుంచి వచ్చే వరద నీటిని తూపిలి సప్లయి చానల్ ద్వారా ఆయకట్టు చెరువులకు వదులుతున్నారు. ప్రస్తుతం బ్యారేజ్‌లో 35 ఎంసీఎఫ్‌టీల వరద నీరు నిల్వ ఉంది. 450 క్యూసెక్కుల వరద నీటిని చెరువులకు విడుదల చేశారు.



వాకాడు బ్యారేజ్